ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (D.I.E.T) భీమునిపట్నం

# భీమిలి డైట్ సమాచార స్రవంతి

**Monthly Magazine**

సంపుటి 1 | జూన్ 2023 | సంచిక 11












**District Institute of Education and Training**
**Bheemunipatnam, Visakhapatnam district.**

www.dietvsp.in

# Principals Message



It's an immense pleasure for D.I.E.T., Bheemunipatnam meeting you all with June edition of E magazine. As usual May 2023 has witnessed a variety of programmes and activities in the district as well as in the institute. The students of 2021-23 batch have no summer holidays. Hence classes have been continued for them. The students of 2022-24 batch are also busy with WE LOVE READING programme in their respective villages. Important days like National Technology Day are observed in DIET. May is the month for DIET Bheemunipatnam is something special as the DIET faculty and the students have got a wonderful opportunity to know many things from the visits of the Director, SCERT Dr. B. Prathapreddy sir and the Commissioner of School Education, Sri. S. Suresh Kumar sir. During their visits, they have interacted with the faculty and the students. They have shared their valuable experiences and provided very useful inputs to the DIET students. It is very clear that our officials have a broad outlook regarding the functioning of DIETs in the state. Hence the DIETS are given top priority in bringing out the positive changes in the classroom processes. In his address to the faculty the commissioner sir has appealed that all DIETs should become centers of excellence. Every DIET should excel in any one area or the subject. He has advised that DIET, Thamminapatnam should become a centre of Excellence for English subject. The state should utilize the services of DIET, Bheemunipatnam for any programme related to English subject from primary to secondary level. Dr. Prathap Reddy sir has advised the student teachers to be a role model for the students during their visits to schools for teaching practice and internship.

The DIET faculty have involved in the Induction Training Programme conducted for 2018 DSC, 1998 MTS & 2008 MTS teachers. The faculty has involved in the School Assistants as well as SGTs training programme both at state level and district level. As you all know that DIET is given responsibility for conducting SGTs training in the erstwhile district. DIET has planned in 4 spells covering nearly 1000 teachers in 2 different venues, 2 spells in each venue. The Principal DIET has coordinated the trainings by utilizing the services of 25 resource persons. The training is provided for 5 days in each spell covering 4 curricular subjects, General issues and FLN. The teachers are provided orientation regarding the nature of the subject matter, the components of the textbooks, Learning Outcomes, Classroom Transaction Process, Assessment Process etc. in all the curricular areas along with the Programmes and interventions in the School Education department. The teachers are provided with tips of Continuous Professional Development so as to empower them as more resourceful by boosting their morale. The teachers are equipped with the skills of using ICT in their classroom teaching in this training programme. The DIET faculty has involved in the Qualitative Action Plan Preparation workshop as a part of Learning Improvement Programme.

In this connection, the teachers those who have undergone the induction training are advised to utilize the strategies they are provided in their classrooms so as to improve the academic standards of the students. As the opening of the schools is drawing nearer, all the teachers are advised to get ready for the reopening. Hope all the teachers are in touch with their students through the programme WLR during the summer vacation also. The children in the district may be eagerly waiting for the reopening of schools so as to share their reading experiences during the summer holidays. This time a greater number of stories have been shared in different whatsapp groups. Hope our students might have read those stories which will enable them to interact more in their language classrooms. The teachers in the district are hereby advised to go through the new text books of NCERT so as to prepare their lesson plans in a befitting manner. As we all know that a good beginning is half done. Of course, some teachers and headmasters may change their working places. Wherever we are our delivery of goods are the same. So my dear teachers get ready and you are all once again suggested to focus more on the Foundational skills of the students which help them in understanding the concepts easily.

All the Best.

**....... U. Manukyam Naidu**
**Principal**

# సంపాదకీయం

50% పైగా టీచర్లు ఈ విద్య సంవత్సరంలో నూతన పాఠశాలలలో నూతన విద్య సంవత్సరం ప్రారంభిస్తున్నారు. మిగతా వారూ తమపంథాలో నూతన విద్య సంవత్సరం ప్రారంభానికి సిద్ధమవుతున్నారు. గత నూతన విద్య సంవత్సరం అనుభవాల నుండి ప్రస్తుతం మరింత మంచి ఫలితాల కొరకు ఉపాధ్యాయులు వేసవి శేలవుల్లోనే అనేక రకాలుగా అంటే లెస్సన్ ప్లాన్ రాయడం, భోధన సామాగ్రి తయారి, డిజిటల్ పరికరాల వినియోగం లో తర్పిదు మొదలగు అంశాల్లో సిద్ధపడడం జరిగింది. జిల్లాలోని అనేక ప్రాంతాలలో వేసవి శిక్షణా శిబిరాలు ఏర్పరచి పిల్లలకు అట విడుపుతోపాటు విజ్ఞాన, వినోద, పఠనం పై ఆసక్తి కలిగించే కార్యక్రమాలను ఉపాధ్యాయులు నిర్వహించారు. మరికొంత మంది పిల్లలకు పర్యావరణం పై అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులు జిల్లా మరియు మండల అధికారులు అత్యంత శ్రమ కోర్చి జగనన్న విద్య కానుక కిట్లను స్టాక్ పాయింట్ లో సిద్దపరచడమే కాకుండా స్కూల్ తెరిచేముందే స్కూల్ చెంతకు చేరిపోవడం గొప్ప పరిణామం. కానుకలోని వస్తువుల నాణ్యతలో రాజీ పడకుండా అధికారులు చేసిన పర్యవేక్షణ అసామాన్యం.

పిల్లలు కూడా స్కూల్ తెరిచే వేళలో సిద్ధపడి వచ్చేలాగ చూడడం కూడా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలి. సాధారణంగా పిల్లలు మళ్ళి స్కూల్ అంటే దిగాలు పడిపోతారు. కాబట్టి వారిలోని భయం, అనాసక్తిని పోగొట్టాలి. వారితో స్నేహం చేయాలి. సెలవుల్లో టివి, ఫోన్లతో గడిపే పిల్లలే ఎక్కువ. వాటికి కళ్ళెం వేసేటట్టు పేరెంట్స్ ను ప్రేరేపించాలి. సెలవుల్లో ఆలస్యంగా నిద్రలేచే అలవాటును సవరించాలి. వచ్చి రావడంతోనే సిలబస్ ప్రారంభించకుండా వారిని స్కూల్ వైపు, అభ్యాసన వైపు ఆకర్షించగలగాలి. ఇక ఈ విద్యా సంవత్సరం లో స్మార్ట్ టివిలు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ పనేల్స్ ప్రతి నాడునేడు పథకం గల స్కూల్స్ లో అలంకరించబోతున్నాయి. ప్రతి టిచర్ వీటి వినియోగంపై తప్పనిసరిగా అవగాహన పెంచుకొని వినియోగించాలి. వీటిని వినియోగించని టీచర్ 'అవుట్ డేటెడ్ టీచర్' గా మిగిలిపోయే ప్రమాదం కూడా ఉంది. ఉన్నత పాఠశాలల్లో అభ్యాసన అభివృద్ధి కార్యక్రమం, ప్రాథమిక పాఠశాలలలో తరళ్ కార్యక్రమం నూతన విద్య సంవత్సరంలో కూడా కొనసాగుతున్నాయి. అందుచేత ప్రారంభంలోనే వీటిపై దృష్టి పెడితే ఆశించిన ఫలితాలు పొందగలం. ఫండమెంటల్ లిటరసీ మరియు న్యూమరసి పై 1, 2 తరగతుల ఉపాధ్యాయులకు, అంగన్వాడి కార్యకర్తలకు 60, 120 రోజుల శిక్షణా కార్యక్రమాలు కూడా త్వరలో జరుగును. దీక్ష ఆప్ ద్వారా కుడా జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో కూడా శిక్షణలు ఈ విద్య సంవత్సరంలో ఉంటాయి. టీచర్లు ప్రొఫెషనల్ డెవలప్మెంట్ నైపుణ్యాలపై దృష్టి పెట్టి వాటిని స్కూల్స్ లో అమలు పరిచి జిల్లాని విద్యా రంగంలో నవ శకం లోకి నడిపించాలని కోరుతూ... ఆశిస్తూ.....

.........రవి గొట్టేటి ఎడిటర్








# పాఠశాల విద్య శాఖ కమిషనరు భీమిలి డైట్ సందర్శన

ప్రణాళికాబద్ధంగా సాధన చేసి ఉన్నత శిఖరాలను అందుకోవాలని పాఠశాల విద్య కమిషనర్ శ్రీ ఎస్ సురేష్ కుమార్ IAS అన్నారు. రాష్ట్ర పాఠశాల విద్య కమిషనర్ శ్రీ ఎస్. సురేష్ కుమార్ గారు భీమిలి జిల్లా విద్యా శిక్షణ సంస్థను మే 6 ఆదివారం నాడు సందర్శించి



అధ్యాపకులు చాత్రోపాధ్యాయులతో మాట్లాడారు. ఛాత్రోపాధ్యాయులు టీచింగ్ ప్రాక్టీస్ కొరకు వివిధ పాఠశాలలను సందర్శించేటప్పుడు అక్కడ జరిగే బోధనా తీరుతెన్నులను పరిశీలించాలని, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు వారి స్థాయిని బట్టి బోధిస్తున్నారో లేదో పరిశీలించి ఆ మెలకువలు నేర్చుకోవాలని ఆయన సూచించారు. డైట్ భవనాలను, సదుపాయాలను SCERT డైరెక్టర్ డాక్టర్ ప్రతాపరెడ్డి గారి తో కలిసి ఆయన పరిశీలించారు.

ఛాత్రోపాధ్యాయులందరూ సమకాలీన అంశాలపై మంచి పట్టు కలిగి ఉండాలని ఉపాధ్యాయులుగా మిగతా వారి కంటే మీరు ముందంజలో ఉండాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా విద్యా శిక్షణ సంస్థలను బలోపేతం చేయదలచామని, ప్రతి డైట్ ఏదో ఒక ప్రత్యేక అంశాలల్లో నైపుణ్యత కలిగి ఉండాలని ఆయన కోరారు. విద్యార్థుల అభిప్రాయాలను ఆయన తెలుసుకున్నారు. మొదటిగా కమిషనరు గారు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మ దినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.




కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాప రెడ్డి ఇన్చార్జి రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీ బి. లింగేశ్వర రెడ్డి విశాఖ జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి చంద్రకళ, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ శ్రీ బి శ్రీనివాసరావు, డిప్యూటీ ఇ.ఓ. శ్రీ గౌరీశంకర్, డైట్ ప్రిన్సిపా శ్రీ యు. మాణిక్యం నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు భాష - మారుతున్న అర్ధాలు

"తెలుగులో పదాలకు ఉన్న అసలు అర్ధాలే మారుతూవుంటాయ్!" ఒక మాటకి 'ఇదే అర్ధం' అని కచ్చితంగా చెప్పలేం. సంస్కృతం జనం భాష కాదు కాబట్టి, పూర్తిగా వ్యాకరణ బద్ధంగా నడిచేది కాబట్టీ భాష పదాలకు ఆట్టే మార్పు ఉండదు. తెలుగు లాంటి జీవద్భాషలో కాలాన్ని బట్టి పదాలకు అర్ధాలు మారిపోతుంటాయ్. ఒక ప్రాంతంలో వాడే మాటకి ఒక అర్ధం వుంటే, దానికి మరో ప్రాంతంలో మరో అర్ధం వుంటుంది. కుల, వృత్తి, మత, ఇతరేతర భాషల ప్రభావాల, రాజకీయ, ఆర్ధిక, భౌగాళికాది ప్రాతిపదికల మీదా అర్ధాలలో మార్పులు చోటుచేసుకోవడం ( విపరిణామం ) సహజ క్రమ పరిణామమే. భాష విస్తృతికి ఒక మంచి సూచిక కూడా. 'చెంబు' అనే పదాన్నే ఒక ఉదాహరణగా తీసుకుందాం. ఎఱ్ఱని రాగితో చేసిన 'పాత్ర' ని చెంబు అనాలి నిజానికి. రాగిది కాని పాత్రనూ 'చెంబు' అనేస్తున్నాం. 'స్టీలు - చెంబు, ప్లాస్టిక్ చెంబు' అనీ వాడేస్తున్నాం. 'నేను రాత్రిపూట భోజనం చెయ్యను, టిఫిన్ చేస్తా ' అనటం వింటుంటాం కదా! భోజనం అంటే మీల్స్ అనే కాదు, భుజించేది ఏదైనా 'భోజనమే అవుతుంది. అట్లాగే ' సంతర్పణ ' అన్న పదానికి ఉన్న అసలైన అర్ధం ' సంతృప్తి పర్చటం' . ఆ అర్ధం మరుగున పడి, సమారాధనల్లో పెట్టే భోజనానికే 'సంతర్పణ' పదం స్థిరపడిపోయింది. 'తద్దినం' అనే పదాన్ని చచ్చిపోయిన వాళ్ళకి సంబంధించిన భ్రష్టార్ధలో వాడేస్తున్నాం. కానీ, తత్ + దినం = తద్దినం ; అంటే ఆరోజు . ఆరోజు పుట్టినరోజైనా కావచ్చు, పెళ్లిరోజైనా కావచ్చు .. నిజానికి! ధర్మం' అంటే న్యాయం, విధి, కర్తవ్యం. ధర్మాసుపత్రి, ధర్మ దర్శనం, ధర్మం చెయ్యండి. . అన్నప్పుడు అర్ధాలు మారుతున్నాయి కదా మరి! 'కోక' అంటే 'చీర' అని మాత్రమే చెప్తారు ఇప్పుడైతే. శ్రీనాథుడనే కవి కూడా 'కోక' ధరించాడు ఆయన రోజుల్లో మరి! అప్పట్లో కోక అంటే ఏదో ఒక వస్త్రం .. పంచ, చీర, తుండు ఏదైనా కావచ్చన్నమాట! ఒక్కోసారి పదం పూర్తిగా వ్యతిరేకార్ధంలో వాడటం జరుగుతుంటుంది.'బియ్యం నిండుకున్నాయి' అంటే బియ్యం అయిపోయాయి అని అర్ధం. అట్లాగే ఆరిపోయిన దీపాన్ని 'దీపం కొండెక్కింది' అంటుంటాం. సభ్యతగా చెప్పాలని అనుకోవటం వల్ల అసలైన అర్ధం పోయి మరో అర్ధం వచ్చేలా పరోక్షంగా చెప్పే పద్ధతి కూడా ఉంది. . ఆవిడ నీళ్ళు పోసుకుంది; ఉత్త మనిషి కాదు; నెల తప్పింది వంటి వాటికి అసలైన అర్ధాలు కాక 'గర్భవతి, కడుపుతో వుంది' అని అర్ధం ఉంటుంది. కైంకర్యం - అనే మాటకు ' సేవ ' అసలు అర్ధం అయితే - కాజేయడం అనే అర్ధంలో వాడేస్తున్నాం. నిజానికి, ఛాందసుడు అంటే ' ఛందస్సు తెలిసిన వాడు' అని అర్ధం. కాని, ఇప్పుడు చాదస్తుడు, లోకజ్ఞానం లేనివాడు అనే నిందార్ధంలో వాడటం చూస్తున్నాం. చాలా మంది తెలీకుండా చేసే పెద్ద పొరపాటు ఒకటుంది. సభలో హాజరైన వాళ్లందర్నీ ఉద్దేశించి ' సభికులు ' అంటారు పెద్ద పెద్ద వక్తలు కూడా! కాని, సభికులు అనే పదానికి ' జూదం ఆడేవాళ్లు ' అన్నదే అసలైన అర్ధం. అట్లాగే ' శ్రాద్ధం ' కూడా. శ్రద్ధగా చేసే పని ' శ్రాద్ధం ' అయితే .. చచ్చిపోయినవాళ్లకు చేసే కర్మకాండ మాత్రమే శ్రాద్ధమనే పదంగా స్థిరపడిపోయింది. ఆగ్రహం అంటే ఇప్పుడు మనం అందరం అనుకుంటున్నట్లు ' కోపం ' కానే కాదు సుమా . ' పట్టుదల ' అన్నది అసలైన అర్ధం.

...సూర్య ప్రకాష్ సుసర్ల.





# Yendada School Students attended to N.C.C. CAMP

## Annual Training Camp-VI of 3(A) Naval Unit NCC, Visakhapatnam

The ATC-VI was conducted from 11th May 2023 to 19th May 2023. The Annual Camp –VI for Cadets commenced at the Cedar school on 11th May 2023. This camp was conducted by 3(A) Naval Unit NCC Visakhapatnam. 43 students of Yendada Z.P. High school are attended in this Camp under the leadership of Sri Chukka Hari Kumar.



On the first day of camp all the cadets arrived by afternoon from 20 institutions on 11th May 2023. After arriving of all the cadets registration and document verification was done and the cadets were allotted rooms to stay in the rooms. The second day of the camp is the day which all the cadets were taught rules and regulations. On the basis of daily routine, our day was started with PT or Yoga class, later we were called for Roll Call followed by drill, theory classes were conducted. Cadets were involved in running the camp under the guidance of cadets appointment. All the communal duties in the camp such as daily marketing, serving food, fetching, and filling of water and maintaining a strict security vigil round the clock was undertaken by cadets. Day wise activities like trekking, weapon training, tent pitching, bends and hitches hygiene service subject classes and other theory classes, shramadan, visitors' day were conducted. Medical cover in the camp was provided by the staff from 4(A) Naval Medical Unit NCC. In a congregation of 500 campers, we had very few cases of dehydration despite summer season. Any amount of stress laid on health and hygiene education can never be enough. The Line area was inspected on daily basis and clean environment was maintained at the camp. Ship modeling is very demanding of skill and calls for pains taking effort.




Our team of cadets kept at it for very long hours every day, fore going rest and recreation in pursuit of perfection. Semaphore classes were conducted for B and C certificate cadets. Games were conducted in evening followed by reports accordingly to institutions.

6 more students from Yendada High School were participated in 2nd camp conducted in ANITS College in the last week of May 2023.






1972లో తొలిసారి ప్రపంచ పర్యావరణ దినాన్ని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఆ రోజు.. మానవ పర్యావరణం అనే అంశంపై స్వీడన్ రాజధాని స్టాక్‌హోమ్‌లో పెద్ద కాన్ఫరెన్స్ పెట్టింది. 1974 లో తొలి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరిపింది. గాలి, నీరు, నింగి, నిప్పు, నేల అనే పంచభూతాల వల్లే మానవ మనుగడ సాధ్యమవుతుంది. వీటిలో ఏ ఒక్కటి లోపించినా జీవనం అస్తవ్యస్తమవుతుంది. భూమిపై అన్ని వనరులూ సక్రమంగా ఉంటేనే మానవ అభివృద్ధి నిజమవుతుంది. కానీ, అంతులేని ఆధిపత్య దాహం భూమండలాన్ని కాలుష్య కాసారంగా మార్చివేస్తోంది. ఉపరితలంపై ఉన్న వనరులే కాదు, భూగర్భ జలాలు, ఖనిజ సంపదలను ప్రపంచ దేశాలు విచక్షణారహితంగా వాడుకోవడం వల్ల కాలుష్యం పెరిగి కొన్ని దశాబ్దాలలో సహజ వనరులు అంతరించిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూతాపం పెరగడంవల్ల పర్యావరణంలో పెనుమార్పులు చోటుచేసుకుని జీవరాశుల మనుగడకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మరోవైపు వాతావరణంలో మార్పుల కారణంగా జీవ వైవిధ్యం దెబ్బతింటోంది. వృక్షాలను విచక్షణారహితంగా నరికివేస్తున్నందున అడవులు అంతరించిపోతున్నాయి. సరైన వర్షాలు లేక కరువుకాటకాలు సంభవిస్తున్నాయి. దీంతో జల వనరులు నానాటికీ తీసుకట్టుగా మారుతున్నాయి. వాతావరణ సంక్షోభం మన జీవితాల్లో కొన్ని కోలుకోలేని మార్పులను చేస్తున్నందున, ప్రపంచ పర్యావరణ దినోత్సవం అటవీ నిర్మూలన, ప్లాస్టిక్ వ్యర్థాలు వంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేకమైన పరిష్కారాలను ఈరోజు చర్చిస్తుంది ఐక్యరాజ్యసమితి. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఏటా జూన్ 5న నిర్వహిస్తున్నారు. పర్యావరణానికి అనుకూలమైన చర్యలు చేపట్టి ప్రపంచ అవగాహనను పెంచేలా ఐరాస ఈమేరకు పర్యావరణ దినోత్సవం జరపాలని నిర్ణయించింది.

యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్ (UNEP) ద్వారా వీటిని నిర్వహిస్తున్నారు. 1972 జూన్ 5వ తేదీ నుంచి 16వ తేది వరకు మానవ పర్యావరణంపై ఐక్యరాజ్యసమితి సమావేశం అయింది. ఈ సందర్భంగా 1972 లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఏర్పాటు చేసింది. 1973 లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు. ఏటా ఒక్కో థీమ్‌ను ఎంపిక చేసి పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తారు. 1974 లో తొలిసారి 'ఒకే ఒక్క భూమి' థీమ్‌తో కాన్ఫరెన్స్ నిర్వహించగా.. 2019 సంవత్సరంలో 'బీట్ ఎయిర్ పొల్యూషన్'పేరుతో చైనాలో సదస్సు నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ప్రతి సంవత్సరం ఒక్కో దేశం ఆతిథ్యం ఇస్తుంది. 2020 లో 'టైమ్ ఫర్ నేచర్.' జర్మనీ సహకారంతో కొలంబియాలో నిర్వహించారు. ''పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ' అనేది 2021 సంవత్సరానికి సంబంధించి ప్రపంచ పర్యావరణ దినోత్సవం కోసం ఐక్యరాజ్యసమితి థీమ్. ఐరాస ప్రకారం.. మానవాళి జీవనశైలిలో చిన్న మార్పులను తీసుకురావడానికి సంకల్పించాలి.. ఇది సహజ వనరులను పునరుద్ధరించడానికి సహాయపడుతుంది. ప్లాస్టిక్‌పై నిషేధం లేదా నగరాల్లోని కాంక్రీట్ జంగిల్స్‌లో పచ్చదనం నింపడం వంటి చర్యలను చేపట్టి, సహాయపడే మార్గాలను పున: సృష్టించుకుని, పునరుద్ధరించుకోవాలన్నది దీని ఉద్దేశం''. ఈ ఏడాది 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టండి' (Beat Plastic Pollution) థీమ్‌తో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2023 ని పశ్చిమ ఆఫ్రికా లోని "కోటె ది ఐవొరె"

దేశం నిర్వహిస్తుంది మరియు నెదర్లాండ్స్ మద్దతు ఇస్తుంది మరియు అనే ప్రచారం కింద ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కారాలపై థీమ్ దృష్టి సారిస్తుంది. ప్లాస్టిక్ కాలుష్యంపై ప్రజల చర్యలను గుర్తుచేస్తోంది.

ఏం చెయ్యాలి?

కాలుష్యాన్ని తగ్గించాలంటే... సోలార్ పవర్ ఉత్పత్తి పెంచుకోవాలి. ఇళ్లలో లెడ్ లైట్ల వాడకం పెరగాలి. ప్లాస్టిక్ రీసైక్లింగ్ పక్కాగా అమలవ్వాలి. అడవుల్ని పెంచాలి. చెట్లను నరికేవాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. భారీ చెట్లను తొలగించాల్సి వస్తే.. వాటిని మరో చోట నాటాలి. వ్యవసాయంలో సంప్రదాయ (సేంద్రియ - organic) వ్యవసాయ పద్ధతుల్ని జోరుగా అమలుచెయ్యాలి. ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచాలి. ఇవన్నీ మనకు తెలిసినవే... వీటి అమలే సరిగా జరగట్లేదు. అదే సమస్యవుతోంది.

## బాల సాహిత్య సమ్మేళనం లో ఉమా గాంధీ



తెలంగాణా సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే రెండు రోజుల బాల సాహిత్య సమ్మేళనం కార్య క్రమంలో ఇరు రాష్ట్రాల నుండి బాల సాహితీ వేత్తలను హైదరాబాద్ అబిడ్స్ లో ఒక వేదిక ఏర్పాటుచేసి సన్మానించడం జరిగింది. విశాఖపట్నం నుండి బాల సాహిత్యం నాడు నేడు అనే అంశం లో చర్చా కార్యక్రమానికి ఇసుకతోట జి.వి.యం.సి. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని డా. మురహర రావు ఉమా గాంధీ గారిని ఎంపికచే జరిగింది. ఆమె మాటల్లో బాల సాహిత్యం ఆనాటి నుండి నేటి వరకూ ఎన్నో మార్పులు సంతరించుకున్నాయని కథలో తీసుకున్న వస్తువు కొత్తదనం ఉండాలని, భాష, శైలి, సరళంగా పిల్లల స్థాయి కి ఎదిగి రచయితలు కథలు రాయాలని ఇంగ్లీష్ చక్కని గేయాలు కథలు రావాలని కోరారు. ఇందులో కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీతలు ప్రముఖ బాలసాహితీ వేత్తలు, బాల సాహితీ వేత్తలు వక్తలు పాల్గొన్నారు.

# డైట్ లో జాతీయ సాంకేతిక దినోత్సవం

ఆధునిక ప్రపంచాన్ని నడుపుతున్నది సాంకేతిక పరిజ్ఞానమే అని డిప్యూటీ విద్యాశాఖ అధికారి ఏ. గౌరీశంకర్ అన్నారు. గురువారం జిల్లా విద్యా శిక్షణ సంస్థలో జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రగతి పురోగతి సాంకేతిక అభివృద్ధితోనే ముడిపడి జరుగుతుందని దీనికి నైతికత జోడించి వినియోగించిన నాడు ప్రపంచ వికాసం జరుగుతుందని ఆయన అన్నారు. డైట్ వైస్ ప్రిన్సిపాల్ L. సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్రం ముందు నాటికి నేటికి మధ్య వ్యత్యాసం అభివృద్ధిలో గమనించినట్లయితే సాంకేతిక సహకారంతోనే అభివృద్ధి జరిగినట్లుగా చూడగలం అని, ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచే వ్యవసాయంలోనూ సౌకర్యాల కల్పనలోనూ, కృత్రిమ మేదస్సు లోనూ, జీవన విధానం లోనూ సాంకేతికతదే ప్రథమ పాత్ర అని అన్నారు. భవిష్యత్తులో మరింత ముందుకు అభివృద్ధి చెందడానికి సాంకేతిక అయితే ఉపయోగపడుతుందని అన్నారు. విజ్ఞాన శాస్త్ర అధ్యాపకుడు అల్లావుద్దీన్ మాట్లాడుతూ రెండవ ఫ్రోక్రాన్ క్షిపణి ప్రయోగాల విజయవంతం ఫలితంగా అప్పటి ప్రధాని వాజపాయ్ మే 11 ను జాతీయ సాంకేతిక దినోత్సవం గా ప్రకటించారని మొదటి ఫ్రోక్రాన్ క్షిపణి ప్రయోగాన్ని ప్రధాని ఇందిరాగాంధీ నిర్వహించి సాధించిన విజయం నేటికీ కొనసాగుతుందని, ఈ సాంకేతికను అందరూ అర్థం చేసుకొని, నైతికతతో వినియోగించుకోవాలని కోరారు.



కార్యక్రమంలో అధ్యాపకులు సోమయాజులు, జె. మాధవి, ఎం మహాలక్ష్మి, చాత్రో పాధ్యాయులు పాల్గొన్నారు..

# జూన్ 8
# ప్రపంచ మహా సముద్రాల దినోత్సవం

మన నివసించే ఈ భూ గ్రహంపై భూమి కేవలం 29 శాతం మాత్రమే ఉండగా.. మిగిలినదంతా సముద్రపు నీరే. ఈ గ్రహంలోని జీవులన్నీ ప్రత్యక్షంగా, పరోక్షంగా సముద్రాలపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. కానీ అటువంటి సముద్రాలన్నీ చెత్తాచెదారంతో నిండిపోతున్నాయి.




విచ్చలవిడిగా వ్యర్థాలను తీసుకొచ్చి కడలి నీటిలో పడేస్తున్నారు మనుషులు. దీంతో కాలుష్య కోరల్లో చిక్కుకొని సముద్రజీవులు కూడా అంతరించిపోతున్నాయి. సాగరం బాగుంటేనే సకల జీవరాశులు బాగుంటాయనే విషయాన్ని చాలా వరకు విస్మరిస్తున్నారు.



సముద్రాలను కలుషితం చేస్తూ సర్వనాశనం చేస్తు న్నారు. సముద్రాలకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించే ప్రతి సంవత్సరం జూన్ 8 న ప్రపంచ సముద్ర దినోత్సవం నిర్వహి స్తున్నారు. సముద్రాన్ని చెత్తమయం చేస్తున్నారు. చాలా దేశాలు వ్యర్థాలను నౌకల్లో తరలించి... సముద్రాల్లో పడేస్తున్నాయి. ఇలా రోజూ వేల టన్నుల చెత్త సముద్రాల్లో కలుస్తోంది. అందులో ఎక్కువ భాగం ప్లాస్టిక్కే ఉంటుంది.



భూమి లో కరగని ఈ కాలుష్య కారకం సముద్రా ల్లోని చేపలు ఇతర జీవుల్ని చంపేస్తోంది. ఆ కాలుష్యపు నీటిలో అరుదైన జీవజాతులు కూడా అంతరించిపోతున్నాయి. సముద్ర మొక్కలు నశించిపోతున్నాయి. ప్రతి ఏటా జూన్ 8 న ప్రపంచ మహా సముద్రాల దినోత్సవం జరుపుకోవడం తప్ప, దాన్ని కాపాడుకునేందుకు తీసుకునే చర్యలు మాత్రం శూన్యంగా ఉంటున్నాయి.



సముద్రాల ద్వారా ఎన్నో రకాల ప్రయోజనాలు పొందుతున్నారు మానవులు. కడలిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు.




ప్రపంచ సముద్రాల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యరాజ్యసమితి జూన్ 8న కాన్ఫరెన్స్ నిర్వహిస్తోంది. 45 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. బ్రెజిల్‌లోని రియో డిజనీరో నగరంలో 1992 లో జరిగిన ఐక్యరాజ్యసమితి సదస్సులో సముద్రాలపై అవగాహన పెంచాలని నిర్ణయించారు. చివరకు ఐక్యరాజ్యసమితి 2008, జూన్ 8 న తొలిసారిగా ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని నిర్వహించింది.



“మన గ్రహం సముద్ర అలలు మారుతున్నాయి” అనేది ఈ ఏడాది 2023 అంతర్జాతీయ సముద్ర దినోత్సం థీమ్‌గా ఎంపిక చేశారు.







# డైట్ ఆధ్వర్యంలో
# ఇంగ్లీష్ డీయార్పీలకు రాష్ట్ర స్థాయి శిక్షణ

పాఠశాలలో విద్యార్థుల అభ్యసనా సమయం వృధా కాకూడదని తరగతిలో ఉన్నంతకాలం విద్యార్థులు వివిధ ప్రక్రియలలో అభ్యాసం కొనసాగించే విధంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి ఎల్. చంద్రకళ అన్నారు.



రాష్ట్రస్థాయి ఎస్జీటీ రిసోర్స్ పర్సన్ లకు మూడు రోజులపాటు నెహ్రూ యువక కేంద్రంలో జరిగిన శిక్షణ కేంద్రం ప్రారంభ, ముగింపు కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి ఇంగ్లీష్ బోధనపై రిసోర్స్ పర్సన్ లాగా శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులందరూ మంచి మెలకువలు అలవర్చుకొని సాంకేతికతను కూడా సమన్వయ పరచుకుని జిల్లా స్థాయిలో జరిగే శిక్షణలను ఫలవంతం చేయాలని ఆమె అన్నారు. శిక్షణ కోర్స్ డైరెక్టర్ జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ యు. మాణిక్యం నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిరంతరంగా



నేర్చుకుంటూనే విద్యార్థులకు బోధించవలసి ఉంటుందని ఇటువంటి శిక్షణ లక్ష్యమైన పాఠశాలలో విద్యార్థికి చేరాలని నిరంతరం తన బోధనను తానే మూల్యాంకనం చేసుకుంటూ ముందు



కు సాగాలని అన్నారు.



సమగ్ర శిక్ష ఏ.పి.సి. శ్రీ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రభుత్వం ఉపాధ్యాయులు అనేక కలలుకంటూ ఉన్నారని వాటిని సాకారం చేసే డ్రీమ్ టీచర్స్ గా అందరూ ఎదగాలని ఆకాంక్షించారు. మూడు రోజులు పాటు రాష్ట్ర రిసోర్స్ పర్సన్లుగా శ్రీకాకుళం జిల్లా విద్యాశిక్షణా సంస్థ అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాఠశాల స్థాయిలో ఆంగ్ల బోధనలో నూతన



ఉపాధ్యాయులకు ఉండవలసిన మెలకువల గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ విద్యాశాఖ అధికారి శ్రీ ఏ. గౌరీ శంకర్ రావు, రాష్ట్ర పరిశీలకుడు ప్రసాద్, భీమునిపట్నం డైట్ వైస్ ప్రిన్సిపాల్ ఎల్ సుధాకర్, అధ్యాపకులు గొట్టేటి రవి, షేక్ అల్లావుద్దీన్ రిసోర్స్ పర్సన్లు అనిత రాణి తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మూడు రోజులపాటు 26 జిల్లాలకు చెందిన 58 మంది జిల్లా రిసోర్సు పర్సన్లు పాల్గొన్నారు. వీరు తమ జిల్లాలలో మే 15 నుండి జూన్ 9 వరకు ఐదేసి రోజుల చొప్పున 4 స్పెల్స్ గా 2008 DSC, 2018 DSC, 1998 MTS, 2008 MTS ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వవలసిన ఉంటుంది.









# డైట్ లో జీవ వైవిధ్య దినోత్సవం

అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం పురస్కరించుకొని మే 22 సోమవారం జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం కళాశాల నందు ప్రధాన ఆచార్యులు యు. మాణిక్య నాయుడు ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా జీవ సంరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండి ప్రతి ఒక్కరూ జీవ సమతుల్యత కొరకు ప్రాధాన్యత నివ్వాలని పిలుపునిచ్చారు లేనట్లయితే ప్రకృతి వైపరీత్యాలకు మానవుడే కారణమవుతాడని హితవు పలికారు. ఈ సందర్భం పురస్కరించుకొని చాత్రోపాధ్యాయులు ప్రదర్శించిన నాటికను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సి. ఏ. సోమ యాజులు, ఎస్. కె అల్లావుద్దీన్, ఎస్. త్రినాధరావు, యం. మహాలక్ష్మి, పేట హరిణి తదితరులు పాల్గొన్నారు.




## డైట్ ఆధ్వర్యంలో
## ఇండక్షన్ శిక్షణలో జీవ వైవిధ్య దినోత్సవం

జీవవైవిధ్యాన్ని సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని జిల్లా విద్యాశిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ యు. మాణిక్యం నాయుడు అన్నారు. విశాఖపట్నం జిల్లా, పెందుర్తి నందలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నూతన ఉపాధ్యాయుల ఇండక్షన్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు సోమవారం జీవ వైవిధ్య దినోత్సవాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా పర్యావరణ సంరక్షణ మోటివేటర్, దీక్ష జిల్లా కోఆర్డినేటర్ శ్రీ గొట్టేటి రవి మాట్లాడుతూ భూగోళంపై మానవ చర్యల ఫలితంగా అనేక జీవ రాసులు అంతరించి పోతున్నాయని వాటి ద్వారా భూమిపై అనేక మార్పులు సంభవించి సమతౌల్యం దెబ్బతింటుందని,



సృష్టిలోని మానవాళితో సహా కీటకాలు, వృక్షాలు, వన్య ప్రాణులు అన్ని రకాలైన

జీవులు మనుగడ కొనసాగించినప్పుడే జీవవైవిధ్యం సాధ్యమవుతుందని అన్నారు. ప్రకృతి సమతౌల్యంతో పాటు ఆహార భద్రత, సుస్థిర అభివృద్ధి మొదలగునవి జీవవైవిధ్యంతోనే సాధ్యమని, ప్రభుత్వాల విధాన నిర్ణయాలతో పాటు ప్రజలు కూడా అవగాహన కలిగి జీవవైవిధ్య పరిరక్షణ చర్యలు తీసుకోవాలని రవి హితవు పలికారు. 300 మంది ఉపాధ్యాయులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి జీవవైవిధ్య పరిరక్షణ నినాదాలు చేసారు. కార్యక్రమంలో డైట్ వైస్ ప్రిన్సిపల్ ఎల్. సుధాకర్, రిసోర్స్ పర్సన్లు పాఠశాల డైట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






**FOUNDATION LITERACY AND NUMERACY STATE LEVEL MASTER TRAINEE TRAINING**

ఫౌండేషన్ లిటరసి మరియు న్యూమరసి పై రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణను 2023 మే 25 నుండి 30 వరకు ఆరు రోజులపాటు విజయవాడ నిడమనూరు దగ్గరలోని మురళి రిసార్ట్స్ లో మాస్టర్ ట్రైనీలకు రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల విద్య, ఎస్.సి.ఆర్.టి, సమగ్ర శిక్ష, అస్సర్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుండి ఉపాధ్యాయులు ఎస్. సమత, ఎస్. హరికృష్ణ, రాజ్ కిరన్, కే. నానాజీ, కెవిఎల్. ప్రవీణ, కె. ఉమామహేశ్వర రావు, కె రామ్మోహన్లతో పాటు భీమిలి డైట్ అధ్యాపకుడు సి. ఏ. సోమయాజులు పాల్గొన్నారు. నిపుణ్ భారత్ మరియు నూతన జాతీయ విద్యా ప్రణాళిక 2020 లక్ష్యాలపై శిక్షణ పొందిన వీరు, జిల్లా స్థాయిలో జిల్లా రిసోర్స్ పర్సన్ లకు ఆరు రోజులు ప్రత్యక్షంగాను 14 రోజులు ఆన్లైన్ ద్వారానూ శిక్షణ ఇవ్వవలసి ఉంది. తదుపరి డిఆర్పిలు మాస్టర్ ట్రైనర్ లో కలిసి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒకటి రెండు తరగతులు బోధిస్తున్న ఫౌండేషన్ పాఠశాల ఉపాధ్యాయులకు 60 రోజులపాటు సర్టిఫికెట్ కోర్సును నిర్వహించవలసి ఉంటుంది. విద్యార్థులు 21 వ శతాబ్దపు నైపుణ్యాలు పొందడం కోసం జ్ఞాన ప్రకాష్ శిక్షణ కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించవలసి ఉన్నది అని ఈ రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమానికి హాజరైన విద్యాశాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ గారు ముగింపు సమావేశం సందర్భంగా అన్నారు.



ఈ శిక్షణలో ఉపాధ్యాయులు తయారుచేసిన వివిధ బోధనోపకరణాలను, బోధన వ్యూహాలను ఆయన పరిశీలించి ప్రశంసించారు.



...సి. ఏ. సోమయాజులు.






# నూతన ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఇండక్షన్ శిక్షణా కార్యక్రమాలు

15.05.2023 ఉదయం 9.30 గం. లకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెందుర్తి నందు DSC 1998 (MTS), DSC 2008 (MTS) & DSC 2018 ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు INDUCTION TRAINING FOR SGTs 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం మొదటి స్పెల్ లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి కోర్స్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్, ప్రభుత్వ DIET, భీమునిపట్ శ్రీ U. మాణిక్యం నాయుడు గారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం జిల్లా విద్యాశాఖాదికారిని శ్రీమతి L. చంద్రకళ గారు ముఖ్య అతిధి గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఐన శ్రీ  శ్రీనివాసరావు గారు, SCERT ప్రొఫేసర్ & విశాఖపట్నం జిల్లా పరిశీలకులు శ్రీ కే. శ్రీనివాస్ గారు, SRP గా శ్రీ సోమయాజులు గారు  మరియు ప్రభుత్వ DIET, భీమునిపట్నం వైస్ ప్రిన్సిపాల్ శ్రీ L. సుధాకర్ గారు మరియు ఉపన్యాసకులు ఐన శ్రీ గొట్టేటి రవి గారు మరియు ప్రభుత్వ DIET, భీమునిపట్నం విశ్రాంత ఉపన్యాసకులు శ్రీ మృత్యుంజయరావు గారు పాల్గొనడం జరిగింది.



ఈ మొదటి స్పెల్ శిక్షణా కార్యక్రమానికి 269 శిక్షణార్థు  వారికి 23 మంది DRPలు పాల్గొనడం జరిగింది. 269 శిక్షనార్థులకు బోధనా సౌలభ్యం నిమిత్తం 6 రూమ్ లలో వారికి శిక్షణ అందించడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది.



అనంతరం ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ DIET, భీమునిపట్నం వైస్ ప్రిన్సిపాల్ ఐన శ్రీ L. సుధాకర్ గారు మాట్లాడుతూ ఈ 5 రోజుల శిక్షణా కార్యక్రమం యొక్క లక్ష్యాలను వివరించడం జరిగింది. ఉపాధ్యాయులందరూ ఈ శిక్షణలో తెలుసుకున్న జనరల్, తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం లోన్ని విషయాలను అవగాహన చేసుకొని పాఠశాలలో పాటించడం ద్వారా విద్యార్థులలో సమగ్ర మూర్తిమత్వ అభివృద్ధికి తోడ్పడగలరని కోరడం జరిగింది.



రాష్ట్ర పరిశీలకులుగా విచ్చేసిన SCERT ప్రొఫసర్ శ్రీ కె. శ్రీనివాస్ గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అని, సమకాలీన అంశాల పట్ల అవగాహన కల్గివుండి వాటిని విద్యాబోధనలో వినియోగించడం ద్వారా విద్యాభ్యాసనను ఫలవంతం చేసుకోవాలని కోరడం జరిగింది.  రెండవ స్పెల్ శిక్షణ ను రీజనల్ జాయింటు డైరెక్టర్ శ్రీమతి యమ. జ్యోతి కుమారి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ఇష్టపూర్వకంగా మన బోధన ఉండాలని. మూస పద్ధతి ని విడనాడాలని, ఆట, పాట, మాటలతో నూతన సాంకేతికతను వినియోగిస్తూ బోధనను మేరకు మెరుగుపర్చుకోవాలని కోరారు.



అదేవిధంగా పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన రెండవ స్పెల్ శిక్షణకు 299 మంది ఉపాధ్యాయులు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుండి హాజరయ్యారు.



అనంతరం మే 29 వ తేది నుండి అనకాపల్లి నందలి జె.ఎం.జె ఇంగ్లీష్ మీడియం స్కూల్



నందు మూడవ, నాల్గవ స్పెల్స్ ఇండక్షన్ శిక్షణా కార్యక్రమాలు జరిగాయి. స్థానిక పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి డా. సత్యవతి శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. ముఖ్యమంత్రి గారి సంకల్పంతో 1998 డియస్సి అభ్యర్థులకు ఉద్యోగ అవకాశం ఇచ్చారని, అంకిత భావంతో పని చేసి రాష్ట్ర ప్రగతి లో భాగస్వాములు

కావాలని పిలుపునిచ్చారు.



ప్రతి స్పెల్ శిక్షణలో ఉపాధ్యాయులు ఉత్సాహంతో పాల్గొని విజయవంతం చేసారు. ఉమ్మడి జిల్లా విద్య శాఖాధికారిని శ్రీమతి ఎల్.చంద్ర కళ కోర్సు డైరెక్టర్ గాను, డైట్ ప్రిన్సిపాల్ శ్రీ. యు. మాణిక్యం నాయుడు కోర్స్ కో-ఆర్డినేటర్ గాను, డైట్ అధ్యాపకులు శ్రీ ఎల్. సుధాకర్, శ్రీ. జిజిఎస్. నాగేశ్వర రావు, శ్రీ. గొట్టేటి రవి, శ్రీ షేక్ అల్లా ఉద్దిన్ లు వేన్యు-ఇన్చార్జులుగా వ్యవహరించారు.







.......కోటేశ్వర రావు SGT, భీమునిపట్నం.

## Induction Training to School Assistants (English) selected through D.S.C 2018





The Government of Andhra Pradesh aspires to see the students as global learners by competing at international level. The capacity building of teachers plays vital role in meeting the aspiration of the Government and the parents. It is necessary to bring a growth in the capacity building of teachers, especially the teachers of English. As per the recommendations of NEP 2020, all teachers should undergo a minimum of 20 days in service professional development training.

Teachers are recruited through D.S.C. s in A.P. The teachers thus selected are imparted Induction training programme. The latest recruitment is done in D.S.C.2018. Due to Covid pandemic the induction training programme couldn't materialized for them so far. Hence the same is planned to organize during the summer vacation of 2023. The state resource group has been constituted for developing the trainers' module. The module has been developed in two workshops and the resource persons those who are involved in the development of the module are entrusted the job of transacting the items directly to the teachers to avoid the transmission loss. Two modules are developed, one is for subject specific and the other is a general module School Education department along with the teacher motivation and continuous professional development of teachers are included. The training is aimed to sensitize the responsibilities of the English teachers in the global competitive world to make our students as global learners.

Teachers must develop thorough understanding about the shift from teaching the contents of the textbooks to achieving the targeted learning outcomes. Passing the examination is not the sole aim of teaching English but helping the learners explore various sources and use language meaningfully in everyday life. In the context of the shift in the focus of teaching and learning, teachers have to aspire for continuous professional development without which they will not be able to facilitate language learning effectively. It contains how to plan the teaching of a unit, the classroom process to be followed, the learning outcomes to be targeted, the process of conducting formative and summative assessment etc. The teachers are requested to give utmost importance to transacting rich linguistic experience to the learners rather than transmitting the information given in the textbook.

The Training:

The Induction programme is conducted for 5 days for the School Assistants selected in D.S.C 2018. Different subjects are given training in different districts. The training programme for English School Assistants is conducted in A.P.M. School, Reddigudem of N.T.R. district. 83 School Assistants from different managements across the state have attended the training programme.

The training programme has started with the workshop for discussion of the components to be incorporated in the training module followed by the workshop of refining the contents of the module in the 3rd and 4th weeks of April 2023 in SCERT, A.P., Vijayawada. Eight key resource persons including DIET faculty and School Assistants are given the responsibility of developing the training module under the coordination of the SCERT faculty Smt. G. Sudha Lakshmi & Smt. T. Sailaja supported by Dr. T.V.S. Ramesh.

Contents of the module

**Chapter-1:** English Language Teaching and Learning Environment Status of English Language, Second Language Acquisition, Paradigm Shift, Role of English Teacher as a facilitator.

**Chapter-2:** Understanding the Textbooks, Philosophy of NCERT English textbooks, Salient features of NCERT English textbooks, Content grid of VIII class English textbook, Understanding L.O.s

**Chapter-3:** Classroom Transaction Process, Pedagogical processes and L.O.s of Teaching Reading, Pedagogical processes and L.O.s of Teaching Writing, Pedagogical processes and L.O.s of Teaching Listening & Speaking, Vocabulary in a context, Grammar in a context

Teaching of Poetry, Integration of ICT, Art & Toy Based Pedagogy.

**Chapter-4:** Assessment

Types of Assessment, Competency Based Assessment, Test items based on L.O.s

The training programme is planned for 5 days. Every day 5 sessions are conducted. The first session is devoted for presentation of documentation and for the review of the previous day's sessions. Though the place is very remote, the participants have participated in all the discussions, tasks interestingly. In spite of the heat waves, the resource persons and the participants made the programme a success one. The key resource persons those who have developed the module have provided the training to the participants. The following are the key resource persons for the training programme.

Sri. K. Ramakrishna Rao, Lecturer, D.I.E.T., Vizianagaram

Sri. G.G.S. Nageswara Rao, Lecturer, D.I.E.T., Visakhapatnam

Smt. A. Sri Lakshmi, Lecturer, D.I.E.T., Krishna District

Sri. Ch. Gopi, Lecturer, D.I.E.T., Prakasam District

Sri. P. R. Uma Shankar, S.A.,GHS, Putturu, Chittor District

Smt. M. Lucy Sunitha Kumari, S.A. ZPHS, Atkur, Krishna District



## Learning Improvement Programme (L.I.P.) Quality Action Plan Preparation workshop

LIP focuses on the upper primary school grades (grades 6 to 8) functioning under the management of government, local bodies, and municipalities in the existing 10 districts of A.P. Viz., Srikakulam, Vizianagaram, Parvathipuram Manyam, Alluri Sita Rama Raju, Visakhapatnam, Anakapalli, Anantapuram, Sri Sathya Sai, YSR Kadapa, Annamayya.

Major Objectives:

To establish the baseline on the FLN competencies of each child based on the learning survey conducted by Pratham. In case of establishing a baseline with reference to subject-specific and grade-specific competencies and prerequisite competencies, a baseline test will be conducted by the teachers at the school level.

To improve Foundational Literacy skills in both mother tongue and English i.e., reading, reading comprehension and writing.

To improve Foundational Mathematical skills i.e., number concept, addition, subtraction, and division improvement program i.e., both oral and written problems

To improve grade/class-specific learning outcomes in all the curricular areas in the five subject areas of Mathematics, Science, Social Studies, Telugu and English for classes 6-8.

To engage the community and parents to support children's education and for improved school functional aspects

To improve the children's engagement through quality classroom teaching-learning process.

To keep monitoring the progress over baseline / pre test

In the previous academic year, we have conducted the base line test in the month of December and continued the L.I.P up to April month end. Resource material has been developed in 5 subjects. D.R.P. trainings are conducted. The DRPs have in turn provided the orientation to the teachers in the district. In thus programme emphasis is given on the Practice time of the students in the school. Hence it is recommended that every teaching period should be followed by a practice period. All the subject teachers have started incorporating Practice Period in their lesson plans. The teachers have started using the strategies suggested in the Practice Period such as Key words reading, Reading the text aloud, producing similar sentences, generating sub text/synopsis etc.  in order to continue the L.I.P. in our state a 3-day workshop is conducted with the key resource persons in Hotel ARKA, Vijayawada from 22.05.23 to 24.5.23 for planning a qualitative action plan for the academic year 2023-24. From Govt. D.I.E.T., Bheemunipatnam Sri G.G.S. Nageswara Rao, English Lecturer has participated in the workshop. The State Project Director, SAMAGRA, Sri. B. Srinivasarao, I.A.S. has attended the workshop on the 3rd day. He has interacted with the Resource Persons as well as the coordinators from C.I.P.S., Save the Children etc. The SPD sir has advised to prepare a feasible action plan very minutely which will help the students achieve the desired learning outcomes. He has expressed that Government of A.P. is committed in providing many incentives to the students, taking measures for the CPD of the teachers by collaborating with National and International level organizations in order to make the students of A.P. compete with other country students in the global competition. The SPD has expressed that despite all these, there is a gap in students' learning. He has asked the teachers to own the schools, students in order to bring the desired outcomes. Dr. N. Upender Reddy has assured the SPD sir that a qualitative plan of action which is implementable will be designed by using the resources available in order to improve the learning levels of the students of classes VI to VIII in the state.

# జూన్ 21 న రెండు దినోత్సవాలు

## ప్రపంచ సంగీత దినోత్సవం

**ప్రపంచ సంగీత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21 న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఔత్సాహిక మరియు వృత్తి పరమైన సంగీత కళాకారులను గౌరవించడానికి ఈ రోజును జరుపుకుంటారు. పార్కులు, వీధులు, స్టేషన్లు, మ్యూజియంలు మరియు ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఉచిత బహిరంగ కచేరీలను నిర్వహించడం ద్వారా 120 కి పైగా దేశాలు ప్రపంచ సంగీత దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రతి ఒక్కరికీ ఉచిత సంగీతాన్ని అందించడం, మరియు ఔత్సాహిక సంగీతకారులు తమ పనిని ప్రపంచానికి ప్రదర్శించడానికి ప్రోత్సహించడం ఇదే ప్రపంచ సంగీత దినోత్సవాన్ని జరుపుకునే లక్ష్యం.   ప్రపంచ సంగీత దినోత్సవాన్ని ఫ్రాన్స్ సాంస్కృతిక మంత్రి జాక్ లాంగ్ మరియు ఫ్రెంచ్ స్వరకర్త, సంగీత పాత్రికేయుడు, రేడియో నిర్మాత, కళల నిర్వాహకుడు మరియు ఫెస్టివల్ ఆర్గనైజర్ అయిన మారిస్ ఫ్లొరెట్ కలిపి 1982 లో పారిస్ లో వేసవి సంక్రమణ రోజున స్థాపించారు.**

## యోగ దినోత్సవం

**ప్రపంచానికి భారతదేశం అందించిన అద్భుతాల్లో యోగా ఒకటి. మనిషి మానసిక,శారీరక ప్రశాంతతకు,ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుంది. కాబట్టే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు యోగాను (International Day of Yoga) పాటిస్తు న్నాయి. యోగా అన్న పదం సంస్కృతంలోని యజ అనే పదం నుంచి పుట్టింది. యజ అంటే దేనినైనా ఏకం చేయగలగడం అని అర్థం. ఆసనం అన్న పదానికి సంస్కృతంలో భంగిమ అని అర్థం ఉంది. ఈ రెండింటిని కలిపి**

యోగాసనాలు అని పిలుస్తారు.
మనస్సును,శరీరాన్ని ఏకం చేసి ఆధ్యాత్మిక తాదాత్మ్యం అందించేదే యోగా అని చెబుతారు. భారతదేశంలో వేద కాలం నుంచే యోగ ఉందని ప్రాచీన గ్రంథాలు చెబుతున్నాయి. పరమ శివుడు మొదట తన పత్ని పార్వతికి యోగా గురించి వివరించాడని పురాణాలు చెబుతున్నాయి.
సెప్టెంబర్ 27,2014 న అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రతిపాదనను ప్రధాని నరేంద్ర మోదీ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ముందు పెట్టారు. దానికి 193 ఐరాస మద్దతు లభించడంతో అప్పటినుంచి అంతర్జాతీయ యోగాను జూన్ 21 న నిర్వహిస్తున్నారు. ఆరోజున అన్ని దేశాలు యోగా డేగా పాటిస్తున్నాయి. ఇదే రోజున యోగా జరుపుకోవడానికి మరో ముఖ్య కారణం...ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉండే రోజు జూన్ 21 వ తేదీ. పగటి సమయం ఎక్కువగా ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో.. అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. జూన్ 21,2015 న ప్రపంచమంతా తొలిసారిగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంది. భారత్‌లో ఢిల్లీలోని రాజ్‌పథ్‌లో ఆ వేడుకలను నిర్వహించగా... 84 దేశాల నుంచి వచ్చిన నేతలు అందులో పాల్గొన్నారు. మొత్తం 35,985 మంది యోగా చేసి గిన్నీస్ బుక్ రికార్డు నెలకొల్పారు. అప్పటినుంచి ప్రతీ ఏటా భారత్‌లో ఏదో ఒక నగరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆనవాయితీగా అందులో పాల్గొంటున్నారు.

## 'వేసవి విజ్ఞాన శిబిరం లో చదవడం మాకిష్టం'

'చదవడం మాకిష్టం' లో భాగంగా వేసవి సెలవుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలలలో విద్యార్థులతో వేసవి శిబిరాలు ఏర్పరిచి, కథల పుస్తకాల పఠనం, పుస్తక సమీక్ష మొదలగు అనేక కార్యక్రమాలు ఉపాధ్యాయులు నిర్వహించి ఉన్నారు. మరికొన్ని పాఠశాలలో ప్రతిరోజు గ్రంథాలయ సందర్శన వివిధ రకాల పుస్తకాల పఠనం ఆయా పుస్తకాలపై క్విజ్ పోటీలు మొదలగు అనేక కార్యక్రమాలు ఉపాధ్యాయులు నిర్వహించి విద్యార్థులలో విజ్ఞానాన్ని పఠనాశక్తిని పెంచి ఉన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తి కలిగే విధంగా గ్రామస్తులతో కలిసి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.




వేసవి విజ్ఞాన శిబిరం లో భాగంగా మే నెలలో పాయకరావు పేట శాఖా గ్రంధాలయంలో పలు పాఠశాలల విద్యార్థులకు గ్రంధాలయాధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో పుస్తక సమీక్షలపై అవగాహనా తరగతులను నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పుస్తకపఠనం ఆవశ్యకతను విశదంగా వారికి తెలియజేశారు.



నూతన విద్య విధానంలో పుస్తక సమీక్షల కు ప్రాధాన్యత పెరిగిందని, ప్రతీ విద్యార్ధీ వాటిపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పుస్తక సమీక్షలు రాసే క్రమంలో పాటించవలసిన నిబంధనలను వారికి తెలియజేశారు. కథ, దేశనాయకుల చరిత్రలు, వివిధ మ్యాగ్ జైన్ లలో ఒక అంశాన్ని

చదివి రెండు పేజీలకు మించకుండా ఒక పేజీ తగ్గకుండా సమీక్షలు రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. దీని వలన ఏ అంశాన్నైనా స్వంత మాటల్లో వ్యక్తీకరించే సామర్ధ్యం పెరుగుతుందన్నారు.



అనంతరం విద్యార్థులకు కథల పుస్తకాలనందించి వారిచే పుస్తక సమీక్షలు రాయించి గ్రంథాలయంలో ప్రదర్శించారు. ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు యోగా గురువు శ్రీనివాసరాజు, వై. అచ్యుతరావు, ఎస్. సీతారామయ్య గారు, తేజోమూర్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పుస్తక సమీక్షలు రాసిన విద్యార్థులు కు బహుమతులు అందజేశారు. 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## రచనలకు ఆహ్వానం

మండల విద్యా శాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు, విద్యావేత్తలకు తమ అనుభవాలను

రచనలుగా మలచి 'డైట్ సమాచార స్రవంతి' కి పంపించవలసినదిగా కోరుచున్నాము.

టీచర్ల వినూత్న బోధన, నూతన ఒరవడి, మీ నూతన ఆవిష్కరణలు ఉపాధ్యాయ లోకానికి అవసరం.

తప్పనిసరిగా మాకు పంపించండి.

విద్యార్థుల రచనలు, చిత్రలేఖనం, వారి ప్రతిస్పందనలు అన్ని ప్రచురనర్హతగలవే!

మలి పత్రికలో మీ రచనలు తప్పక ప్రచురించగలం. మీ అభిప్రాయాలు, రచనలు పంపించవలసిన ఈ-మెయిల్

dietvspquality@gmail.com WhatsApp No. 9573593065

.......రవి గొట్టేటి, ఎడిటర్.




మే 7 న భీమునిపట్నం డైట్ ను సందర్శించిన పాఠశాల విద్యా శాఖ కమీషనరు శ్రీ సురేష్ కుమార్ IAS గారితో
డైట్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది మరియు ఛాత్రోపాధ్యాయులు




మే 6 న డైట్ ను సందర్శించి, ఛాత్రోపాధ్యాయుల తో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ ఎస్సియార్టి డైరక్టరు డా. ప్రతాప్ రెడ్డి గారు

**భీమిలి డైట్**
**సమాచార ప్రవంతి**
**Monthly Magazine**

పత్రిక పై మీ అభిప్రాయాలు పంపవలసిన చిరునామా:

ప్రిన్సిపాల్,
ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ,
భీమునిపట్నం,
విశాఖపట్నం జిల్లా
ఆంధ్రప్రదేశ్ - 531163

PRIVATE CIRCULATION ONLY